పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తులతో నిరసన తెలిపిన యాడికి మండల బిజెపి నాయకులు

యాడికి , ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిపై కొవ్వొత్తులతో యాడికి మండల బిజెపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాడికి మండల బిజెపి అధ్యక్షుడు వద్ది రాజశేఖర్ మాట్లాడుతూ పహాల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని, ఈ దాడి ఉగ్రవాద క్రూరత్వం, అమానవీయ-ంతను పూర్తిగా గుర్తు చేస్తుందని, మృతుల కుటుంబాలకు హృదయపూర్వక సంతాపం తెలియజేస్తూ మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థించారు. నాగ శేఖర్ మాట్లాడుతూ ఇది మన దేశ ఐక్యత సమగ్రతపై దాడి అని ఈ దాడికి కారణమైన వ్యక్తులకు తగిన శిక్ష పడేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి యాడికి మండల అధ్యక్షుడు చింతా చౌడయ్య, ఆంజనేయులు, కృపాకర్, ఎస్సీ మోర్చా వేణుగోపాల్, మరాఠీ శేఖర్, లడ్డు, సురేష్, జయరాముడు తదితర బిజెపి నాయకులతో పాటు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు కూడా పాల్గొన్నారు

ఉపాధి హామీ కూలీల బిల్లులు వెంటనే కూలీల ఖాతాలో జమ చేయండి

యాడికి , ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షతన ఆయన కార్యాలయంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి ఉపాధీ హామీ కూలీ బిల్లులు వెంటనే కూలీల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వి వెంకట్రాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత 14 వారాలుగా కూలీలకు బిల్లులు రాక పస్తులతో ఆలమటిస్తున్నారని, కావున తక్షణమే పెండింగులో ఉన్న అన్ని బిల్లులను తక్షణమే కూలీల ఖాతాలో జమ చేయాలి. అదేవిధంగా 200 రోజులు పని దినాలు పెంచి రోజు కూలి 700 రూపాయలు అందించాలని సిపిఐ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. కూలీలకు గంపలు, పారలు, గడార్లు అందించాలి. పనిచేసే చోట కూలీలకు మెడికల్ కిట్లు, మంచినీరు, మజ్జిగ, అందుబాటులో ఉంచాలని, డ్రైలాండ్ హర్టికల్చర్ ద్వారా నాణ్యమైన పండ్ల మొక్కలు అందించాలి. డ్రైలాండ్ హర్టికల్చర్ రైతులకు కూడా బిల్లులు అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయిరెడ్డి, సిపిఐ సీనియర్ నాయకులు వెంకటస్వామి, చారు ఆంజనేయులు, పుట్లూరు నరసింహులు, వెంకటరమణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు

సజావుగా జరిగిన మండల సర్వసభ్య సమావేశం

యాడికి , ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం యాడికి మండలాధ్యక్షురాలు శ్రీమతి బొంబాయి ఉమాదేవి అధ్యక్షతన ఎంపీడీవో వీర్రాజు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొంబాయి ఉమాదేవి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ఈ మూడు నెలల కాలంలో వారి వారి శాఖల పరంగా జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వర్ రెడ్డి, ఈవో ఆర్ డి శశికళ, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శులు, వైసీపీ మండల కన్వీనర్ సంజీవరాయుడు, ఎంపీటీసీ సభ్యులు అవుకు నాగరాజు, పామిశెట్టి నాగవేణి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

నేటి నుండి వేసవి సెలవులు - పిల్లలు జరభద్రం

యాడికి , ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

ఏడాది పాటు పుస్తకాలతో కుస్తీ పట్టిన పిల్లలు ఇప్పుడు ఆకాశాన్ని తాకెంత ఉత్సాహంతో ఉంటారు. సంవత్సరం పాటు ఉపాధ్యాయుల తన్నులు హోంవర్క్ ల భారాలు స్కూల్ రూల్స్ భరించలేక విసిగిపోయిన వారంతా ఇవాల్టి నుంచి ఫ్రీ బర్డ్స్ అయిపోతారు, కొందరు బంధువుల ఇళ్లకు పోతే మరికొందరు సమ్మర్ క్యాంపుల్లో చేరిపోతారు. ఇంకొందరు ఇంట్లోనే సందడి చేస్తుంటారు అయితే ఎవరు ఎక్కడ ఉన్నా సరే ప్రమాదాల తీవ్రత తెలియని పిల్లలు అపాయాల బారిన పడే అవకాశం ఉంటుంది అందుకే పెద్దలు వారిని కనిపెట్టుకుంటూ ఉండి తీరాల్సిందే, వేసవి సెలవుల్లో పిల్లలు ప్రమాదాల బారిన పడకుండా తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి పిల్లలు ఈ సెలవులను సద్వినియోగం చేసుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి పిల్లలు ఎక్కడికి వెళ్తున్నారు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులకు పెద్దగా తెలియట్లేదు కాబట్టి ఫ్రెండ్స్ తో వెళ్తామంటే ఎక్కడికి వెళ్తున్నారో కనుక్కోండి ఎప్పుడు వస్తారో అడగండి అలాగని అథారిటీ ఉపయోగించకండి ఫ్రెండ్లీగా ఉంటూనే విషయాలు తెలుసుకోవాలి ఎండలో గడపడం అనేది ఎంత ప్రమాదమో పిల్లలకు తెలియదు వడదెబ్బ ఏకంగా ప్రాణాలనే మింగేస్తుంది కాబట్టి మధ్యాహ్నం ఎండలో ఆడనివ్వకుండా నీడలోనే ఆడేలా చూడండి తప్పకుండా తగినన్ని నీళ్లు తాగేలా చూడాల్సిన బాధ్యత పెద్దలదే, ఏడాది పొడవునా పిల్లలు స్కూల్లో, పెద్దలు ఆఫీసులో వారి వారి వ్యాపార కార్యకలాపాల్లో ఉంటారు కావున ఇప్పుడు పిల్లలతో గడిపే టైం వచ్చింది కాబట్టి వారిని అలా వదిలేయకుండా ప్రేమగా వారితో గడపండి పిల్లలతో ప్రేమగా ఉంటేనే పెద్దలతో బంధం బలపడుతుంది. ఈ జాగ్రత్తలు పాటిస్తూ ఈ సమ్మర్ లో పిల్లలతో ఎంజాయ్ చేయండి సేఫ్ గా ఉండండి

ఉగ్రదాడి.. పిరికిపందెల చర్య

అనంతపురం, ఏప్రిల్ 23 :

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఇది పిరికిపందెల చర్యగా అభివర్ణించారు. దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. గాయపడ్డవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి క్షమించరాని క్రూరమైన చర్య అని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిని క్షమించరాదని, వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలన్నారు. పహల్గామ్‌లో ఉగ్రదాడి యావత్ దేశాన్ని కలిచివేసిందన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడి అమాయకుల ప్రాణాలను బలిగొందని, బాధితుల దృశ్యాలు ఎంతగానో కలిచివేస్తున్నాయని ఆవేదన చెందారు. ఈ ఘటనకు సంబంధించి బాధ్యులు తప్పకుండా భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. ఇటువంటి సమయంలోనే మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు అందరూ అండగా నిలుద్దామని, గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిద్దామని పేర్కొన్నారు.

శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవము లో పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ

అనంతపురం, ఏప్రిల్ 23(అనంత ప్రభ)

అనంతపురం ఈరోజు అనంతపురం జిల్లా నార్పల మండలం, బీ పప్పూరు గ్రామం శ్రీ శ్రీ సద్గురు దత్తాత్రేయ స్వామి ఆరాధన మహోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతపురం పార్లమెంట్ సభ్యులు శ్రీ అంబిక లక్ష్మీనారాయణ గారు, గ్రామ పెద్దలు ప్రజలతో కలిసి ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రజలకు భోజనాన్ని ఎంపీ గారు వడ్డించారు. ప్రజలందరూ గ్రామంలో కలసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో కార్యకర్తలు, నాయకులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శ్రీ ఆల%శీ% నర్సా నాయుడు గారు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వర్ గారు, రైల్వే కమిటీ మెంబర్ శ్రీ శివప్రసాద్ గారు, ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ మెంబర్ శ్రీ నరసింహులు గారు, గురువులు నారాయణస్వామి ఈశ్వరయ్య గారు, శ్రీ సత్యనారాయణ గారు, సరే సుధాకర్ గారు, తిరుపతయ్య గారు, శ్రీ సంజీవరెడ్డి గారు, శ్రీ నరసన్న గారు గ్రామం చుట్టుపక్కల గ్రామాల నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు

10 వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ప్రతిభ



కూడేరు, ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

కూడేరు మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పబ్లిక్ పాఠశాల ఫలితాలు బుధవారం రోజున విడుదలయ్యాయి. ఈ పరీక్షా ఫలితాల్లో కరుట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కే.జయసూర్యరెడ్డి 600 మార్కులు కు గాను 556 మార్కులు సాధించి మండల వ్యాప్తంగా మొదటి స్థానం లో నిలిచారు. కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాయత్రి నే విద్యార్థిని 528 మార్కులు సాధించగా అదే కూడేరు జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ జాహ్నవి 520 మార్కులు సాధించారు. కరుట్లపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ఎన్. నిఖిత అనే విద్యార్థిని 510 మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు ఎం. వెన్నెల 482 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా ఎ . నవ్య శ్రీ 462 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. మరుట్ల-2 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పి. మణికంఠ 476 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూలుకు సంబంధించిన విద్యార్థిని టీ సౌజన్య 398 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. జల్లిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు జె . అంకిత అనే విద్యార్థిని 472 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా అదే స్కూల్ నందు ఏ.మల్లికార్జున అనే విద్యార్థి 409 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. కొర్రకోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సాయి ప్రీతిక 441 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూల్ నందు ఆర్ జ్యోతి అనే విద్యార్థిని 409 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. కమ్మూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు దీపిక అనే విద్యార్థిని 370 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలువగా అదే స్కూల్ నందు పల్లవి అనే విద్యార్థిని 328 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు.అనంతరం విద్యార్థినిలు మాట్లాడుతూ 10 వతరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించినందుకు చాలా సంతోషంగా ఉందని మేము పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి మేము చదువుతున్న మా పాఠశాలలు విద్యార్థి,విద్యార్థినిలు వెనుక టీచర్ల యొక్క కృషి ఎంతో ఉందని అలాగే మాకు క్రమశిక్షణతో పాటు విద్యా బుద్ధులు నేర్పించడం వల్లనే ఈరోజు పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యామని విద్యార్థి, విద్యార్థినిలు టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయ పరంపరను కొనసాగిస్తున్న వాగ్దేవి

యాడికి , ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని వాగ్దేవి హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల స్థాయిలోనే కాక తాలూకా స్థాయిలో కూడా తమ విజయ పరంపరను కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో వాగ్దేవి హైస్కూల్ విద్యార్థి పామిశెట్టి సోహిత్ 594 మార్కులతో మండలంలోనే కాకుండా తాలూకా స్థాయిలోనూ మరియు డిస్టిక్ లెవెల్ లో కూడా మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడని పాఠశాల కరస్పాండెంట్ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థులు పి సోహిత్ 594 మార్కులతో మొదటి స్థానం రాగ , సి లిఖిత 592 మార్కులతో రెండవ స్థానాన్ని, వై హరిణి 591 మార్కులతో మూడవ స్థానాన్ని, కే లోహిత 588 మార్కులతో నాలుగవ స్థానా న్ని, కే గిస్మారెడ్డి 587 మార్కులతో ఐదవ స్థానాన్ని, నలుగురు విద్యార్థులు ఆరవ స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ పరీక్షా ఫలితాల్లో మా పాఠశాల విద్యార్థులు 48 మందికి 500 మార్కుల పైబడి సాధించారని, మా పాఠశాల విద్యార్థులు 98 శాతంతో ఉత్తీర్ణులైనారని, ఈ విజయం మా విద్యార్థుల యొక్క అంకితభావానికి ఉపాధ్యాయుల నిరంతర కృషికి పట్టుదలకు నిదర్శనం అని తెలుపుతూ, ఇంత చక్కటి విజయాన్ని అందించినందుకు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియజేశారు

తాగునీటి సమస్య తీర్చండి

యాడికి , ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో గత పది రోజుల నుండి తాగునీరు రాకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తాగునీరు లేక దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తీసుకు రావడానికి చాలా కష్టంగా ఉందని, వెంటనే తాగునీటి సమస్య తీర్చాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ సిపిఐ నాయకులు కాలనీ వాసులతో కలిసి బుధవారం ఎంపీడీవో వీర్రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఐ పట్టణ కార్యదర్శి చిన్న కుల్లాయి రెడ్డి, పట్టణ సహాయ కార్యదర్శి వెంకటస్వామి ,చేనేత మండల సహాయ కార్యదర్శి చారు ఆంజనేయులు, సిపిఐ నాయకులు వెంకటరమణ, సురేష్, వెంగమనాయుడు కాలనీవాసులు పాల్గొన్నారు

ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

అనంతపురం, ఏప్రిల్ 23(అనంత ప్రభ)

కాశ్మీర్ లోని పహల్గాం లో టూరిస్ట్ లపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం నుండి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ గారు మాట్లాడుతూ అమాయకపు ప్రజలపై ఉగ్రదాడి ఎంతో దిగ్భ్రాంతి కలుగజేసిందని, మతోన్మాదంతో విహార యాత్రకని వచ్చిన ప్రజలపై కాల్పులు జరపడం హేయమైన చర్య అని తెలియజేస్తూ, కాల్పుల్లో మరణించిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రఘాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురము నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

10 వ తరగతి లో ఉత్తమ ప్రతిభ ను కనబరిచిన కేజిబీవి విద్యార్థినిలు

ఆత్మకూరు, ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు 10 వ తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ 23 వ తేదీ బుధవారం రోజున పబ్లిక్ పరీక్ష ఫలితాలను విడుదల చేసింది . ఈ పరీక్షా ఫలితాల్లో కేజీబీవీ నందు విద్యార్థినిలు 97 శాతం ఉత్తీర్ణత సాధించారు. పి.భార్గవి 600 మార్కులు కు గాను 584 మార్కులు సాధించి మొదటి స్థానములు నిలిచారు.బి.చరిత 600 మార్కులు కు గాను 523 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలువగా ఎం.రిషిత 514 మార్కులన మూడవ స్థానము లో నిలిచారు. అనంతరం విద్యార్థినిలు మాట్లాడుతూ 10 వతరగతి పబ్లిక్ పరీక్షల్లో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని మేము పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడానికి మేము చదువుతున్న మా పాఠశాల (కేజీబీవీ) విద్యార్థినిలు వెనుక టీచర్ల యొక్క కృషి ఎంతో ఉందని అలాగే మాకు క్రమశిక్షణతో పాటు విద్యా బుద్ధులు నేర్పించడంతోనే ఈరోజు పబ్లిక్ పరీక్షలో ఉత్తీర్ణులయమని విద్యార్థినిలు టీచర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

కళ్యాణదుర్గం లో జ్యోతిర్మయి కళాశాలలో విద్యార్థుల ప్రతిభ అభినందనీయం...

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గంలోని జ్యోతిర్మయి కళాశాల ప్రతిభ గల విద్యార్థులపై విద్యాభివృద్ధి కోసంప్రత్యేక దృష్టి పెట్టి వారి అభివృద్ధి కోసం పైచదువుల కోసం పనిచేస్తుందని జ్యోతిర్మయ కళాశాల కరస్పాండెంట్ రాము ఓ సందర్భంలో తెలియజేశారు ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినిలు మా కళాశాలలో చేరి ఉత్తమ భవిష్యత్తుకు మార్గదర్శకం చేసేందుకు తమ వంతుగా కృషి చేసి భవిష్యత్తు ప్రణాళికతో అభివృద్ధికి కృషి చేసా-్తమని ఓ ప్రకటనలో తెలియజేస్తూ ఇందులో భాగంగా తమ కళాశాలలో చదివిన విద్యార్థుల పై సమాచారం కొంతవరకు సమాచారం అందించారు

పదవ తరగతి పరీక్షల్లో 512 మార్కులు

ఉరవకొండ, ఏప్రిల్ 23 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి పరీక్ష ఫలితాలను బుధవారం విడుదల చేసింది. ఇందులో భాగంగా కళ్యాణ్ దుర్గం పట్టణంలోని శ్రీ వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివిన అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామానికి చెందిన రైతు ఎల్లమ్మ గారి బాలరాజు ఎల్లమ్మ గారి చామంతి కుమారుడు ఎల్లమ్మ గారి సాయికుమార్ 512మార్కులు సాధించి ఫస్ట్ క్లాస్ లో పాస్ అయ్యాడు. దీంతో ఉపాధ్యాయుల బృందం, విద్యార్థి బంధువులు, స్నేహితులు అభినందించారు. గొప్ప చదువులు చదివి జిల్లాకు మంచి పేరు తేవాలని పలువురు కోరారు.